
తెలుగు దినపత్రిక
# కబురు
KABURU TELUGU DAILY
RNI APTEL/1999/00110
సంపుటి : 23 సంచిక : 93 | మంగళవారం మార్చి 18 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

నిరాశలో నిధి అగర్వాల్

నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా

మిగతాది 8లో

ఇదండీ..కబురు..



ఉరికించి బట్టలూడదీసి కొట్టడం చట్టంలో ఏ సెక్షన్‌లో వుందో చెబుతారా సార్?





## విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

# రాష్ట్రంలో 56.33% బీసీ జనాభా ఉంది

- ప్రతి ఏటా ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డే
- కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడే బిల్లు
- కలిసి వచ్చిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రధాని అపాయింట్ మెంట్ ఇప్పించాలె
- అన్ని పార్టీల వాళ్ల వెళ్లి కలిసి పార్లమెంటులో పెట్టాలని కోరుదాం
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి17:** బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన బిల్లును శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37% రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు సీఎం చెప్పారు. 50% రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటులో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటులో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.

2లో..

## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఉంటుంది: హరీశ్‌రావు



**కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి17:** బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు.

## తులం బంగారం ఎక్కడ..?

### రేవంత్ రెడ్డిని నిలదీసిన ఎమ్మెల్సీ కవిత



**కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి17:** పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఇస్తామన్న హామీని రేవంత్ రెడ్డి సర్కార్ నిలుపుకోలేకపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని రేవంత్ రెడ్డి పలుమార్లు చెప్పారు. అది అబద్ధమని శాసనమండలి సాక్షిగా బయటపడింది. కల్యాణమస్తు పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. కల్యాణమస్తు పథకం గురించి మేం అడిగిన ప్రశ్నకు ఆ పథకాన్ని ప్రవేశపెట్టే ఆలోచన లేదని కౌన్సిల్ సాక్షిగా సమాధానం చెప్పారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతూన్నారు అని కవిత ధ్వజమెత్తారు.మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత మండిపడ్డారు. ఆడపిల్లలకు అండగా కేసీఆర్ నిలబడ్డారు. తల్లిదండ్రులకు అండగా పాప పుట్టినప్పటి నుండి పెళ్లి అయ్యే వరకు కేసీఆర్ వారికి వెన్నుదన్నుగా నిలిచారు. మహిళ వ్యతిరేక ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలుస్తాడు. నిన్న అసెంబ్లీలో కూడా సీఎం రేవంత్ రెడ్డి మహిళల పట్ల దురుసుగా మాట్లాడారు అది చీకటి రోజుగా భావిస్తున్నామని కవిత పేర్కొన్నారు.

## తెలంగాణ శాసనసభ ముందుకు ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు



2లో

కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి17: తెలంగాణ శాసనసభ లో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం.. తితిదే అనుమతి



2లో

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం కల్పించేందుకు అనుమతించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) వెల్లడించింది.

# ప్రధాని మోడీతో తులసీ గబ్బార్డ్ భేటీ



**కబురు న్యూస్,న్యూఢిల్లీ, మార్చి17:** భారత పర్యటనలో ఉన్న అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ వంటి ముప్పును ఎదుర్కోవడంలో సహకారం పెంపొందించే మార్గాలపై చర్చించినట్లు- సమాచారం. సమావేశం సందర్భంగా గబ్బార్డ్‌కు మోదీ గంగా జలం అందజేయగా.. మోదీకి ఆమె రుద్రాక్ష మాల బహూకరించారు. గడిచిన రెండు నెలల్లో ప్రధాని మోదీతో గబ్బార్డ్ రెండోసారి భేటీ కావడం గమనార్హం. అంతకుముందు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో గబ్బార్డ్ సమావేశమయ్యారు. నిఘా సమాచారాన్ని పంచుకోవడంతోపాటు- భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఖలిస్థానీ ఉగ్ర సంస్థ సిక్కు ఫర్ జస్టిస్‌తో పాటు- దాని వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ కోరారు. అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్‌తో తులసీ గబ్బార్డ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

## బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

### అసెంబ్లీలో చర్చలో మంత్రి పొన్నం



**కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి17:** బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం.బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37శాతం రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు- సీఎం చెప్పారు. 50??? రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటు-లో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# ఎంతకాలం ఈ 'పంచాయతీ'!




రాష్ట్రాల్లో క్రమం తప్పకుండా అయిదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో గద్దెనెక్కేవారు పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల విషయంలో మీనమేషాలు లెక్కించటం పరిపాటయింది. దేశంలో దాదాపు అన్ని చోట్లా ఇదే పోకడ. పల్లెసీమల్లో ప్రజాతంత్ర భావన పెంపొందించి, పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా పనిచేయనివ్వాలని... వాటికవే అభివృద్ధి ప్రణాళికలను స్వతంత్రంగా రూపొందించుకోవటానికి అవకాశమీయాలన్న సంకల్పంతో మూడున్నర దశాబ్దాల క్రితం 73వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చారు.కానీ ఇప్పటికీ చాలా ప్రభుత్వాలు ఆ సంస్కృతికి పాతరేస్తున్నాయని పార్లమెంటరీ స్థాయీ సంఘం ఇటీవలి నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. గ్రామ పంచాయతీ కాలపరిమితి ముగిసేలోపు లేదా గడువుతీరిన ఆర్నెల్లలోగా ఎన్నికలు పూర్తి చేయాలని రాజ్యాంగంలోని 243 ఈ (3) నిర్దేశిస్తోంది. ఎన్నికలు సకాలంలో నిర్వహించని రాష్ట్రాలకు కేంద్రంనుంచి పంచా యతీలకు రావాల్సిన నిధులు ఆగిపోతున్నాయి. పర్యవసానంగా అభివృద్ధి కుంటుపడుతోంది. గ్రామాలు పారిశుద్ధ్య లేమితో, అందువల్ల కలిగే అంటువ్యాధులతో ఇబ్బంది పడుతున్నాయి.పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయటానికి రాష్ట్ర ప్రభుత్వాలు వేనవేల సాకులు చెబుతుంటాయి. అందులో రిజర్వేషన్ల నిర్ధారణ ఒకటి. పారదర్శకత పాటించకుండా, నిబంధనలకు విలు వీయకుండా రూపొందించే ఆ రిజర్వేషన్లు ఎటూ వివాదాస్పదంగా మారి న్యాయస్థానాల పరిశీలనకు వెళ్తాయని, దాన్ని సాకుగా చూపి ఎన్నికలు వాయిదా వేయొచ్చని చాలా ప్రభుత్వాలు అనుకుంటున్నాయి. ఈ విషయంలో కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అగ్రస్థానంలో ఉంది.ఆఖరుసారి 2006లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన ఆ కేంద్రపాలిత ప్రాంతం ఆ తర్వాతనుంచి ఏదో ఒక కారణం చూపిస్తూ వాయిదాల్లోనే కాలక్షేపం చేస్తోంది. సిగ్గుచేటైన సంగతేమంటే... అక్కడ ఫ్రెంచ్ పాలన సాగినన్నాళ్లు స్థానిక సంస్థలు అద్భుతంగా పనిచేశాయి. అభివృద్ధి పనుల ప్రణాళికలు ఒక క్రమపద్ధతిలో అమలయ్యాయి. తీరా స్వాతంత్ర్యం వచ్చాక ఆ సంస్థలు నీరసించాయి. అధికారంలోకి ఎవరొచ్చినా ఏదో వంకతో వాటి ఎన్నికలు వాయిదా వేస్తూ పోయారు. 1954లో జరిగిన రిఫరెండమ్ ద్వారా భారత్‌లో విలీనానికి మెజారిటీ ప్రజలు సుముఖత వ్యక్తం చేయగా, 1962లో అది పూర్తి స్థాయి కేంద్రపాలిత ప్రాంతమైంది. 1968%-%2024 మధ్య కేవలం ఒకే ఒక్కసారి 2006లో పంచాయతీరాజ్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలైనా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పుణ్యమే.అంటే గడిచిన 56 ఏళ్లలో ఒకే ఒక్కసారి మినహా పుదుచ్చేరిలోని 108 పల్లెల బాగోగులు చూసే ప్రజాతంత్ర వ్యవస్థలే లేవన్నమాట! చిత్రమేమంటే... వివిధ అంశాల్లో మొదటి పది స్థానాల్లో నిలిచిన కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటివి కూడా సకాలంలో ఎన్నికలు నిర్వహించటంలో విఫలమయ్యాయి. ఇప్పటికి నాలుగేళ్లుగా కర్ణాటకలో పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు లేవు. మహారాష్ట్ర మూడేళ్లనుంచీ, అస్సాం, జమ్మూ%-%కశ్మీర్ వంటివి రెండేళ్లనుంచీ ఎన్నికలు నిర్వహించటం లేదు. తెలంగాణ, తమిళనాడు, ఉత్తరాఖండ్‌లలో గతేడాది ఎన్నికలు జరగాల్సివుంది. బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది కనుక త్వరలోనే పంచా యతీ ఎన్నికలకు మార్గం సుగమం అవుతుందని ఆశించాలి.రాజ్యాంగంలో ఎన్ని ఉన్నతాశయాలున్నా ఆచరణ సరిగా లేనప్పుడు అవన్నీ నీరుగారి పోతాయి. అందులో పల్లెసీమల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడే పంచాయతీరాజ్ సంస్థలను నిర్లక్ష్యం చేయటం ఒకటి. నిజానికి నిర్దిష్ట కాలంలో సక్రమంగా ఎన్నికలు జరిగేచోట సైతం ఆ సంస్థల పనితీరు ఏమంత ఆశాజనకంగా లేదు. నిధుల విడుదలలో జాప్యం, నాసిరకంగా పనులుండటం, సిబ్బంది కొరత వగైరాలు ఎన్నోవున్నాయి. ఇక మహిళలకు పంచాయతీరాజ్ వ్యవస్థలో పెద్ద పీట వేయాలని 73వ రాజ్యాంగ సవరణ ప్రతిపాదించింది. అందుకోసం వారికి మూడోవంతు స్థానాలు కేటాయించాలని నిర్దేశించింది. అయితే దీన్ని 50 శాతానికి మార్చాలని మెజారిటీ రాష్ట్రాలు భావించాయి. ఒక లెక్క ప్రకారం 21 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు సగం స్థానాలు మహిళలకు కేటాయించాయి. కానీ విషాదమేమంటే... మహిళల పేరుమీద వారి భర్తలో, తండ్రులో అధికారం వెలగబెడుతున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని తగిన చర్య తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై రెండేళ్ల క్రితం సుప్రీంకోర్టు నిస్సహాయత వ్యక్తం చేసింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఈ సంగతి చూడాలని ఆదేశించింది. అటు తర్వాత ఈ సమస్య పరిష్కారానికి ఒక కమిటీ వేశారుగానీ జరిగిందేమీ లేదు. ప్రజా సేవారంగంలో మహిళలు చొరవగా పాల్గొనటా నికి ఉద్దేశించిన విధానం కాస్తా ఇలా దారితప్పుతోంది.దశాబ్దాల తరబడి పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తూ పోవటంవల్ల పల్లె సీమల్లో వర్ధిల్లాల్సిన ప్రజాస్వామిక వాతావరణం లోపిస్తోంది. తమకున్న వనరులేమిటో, తమ అవ సరాలేమిటో సమీక్షించుకుని ఏయే అభివృద్ధి పనులు చేపట్టాలో నిర్ణయించుకోవాల్సిన పంచాయతీ రాజ్ సంస్థలు నిధుల కోసం బేలగా ఎదురు చూస్తున్నాయి.పల్లెల్లో సమస్యలన్నీ అపరిష్కృతంగా ఉండిపోవటంవల్ల ఆ సంస్థలపై ప్రజలకు ఒక రకమైన చిన్నచూపు ఏర్పడుతోంది. అందుకే పార్లమెంటరీ స్థాయీ సంఘం సూచించినట్టు పంచాయతీరాజ్ ఎన్నికలు సకాలంలో జరిగేలా చూడాలి. పుదుచ్చేరి మాదిరి నిరవధికంగా వాయిదాలతో పొద్దుపుచ్చుతూ, పంచాయతీలను నామ మాత్రావశిష్టంగా మార్చే ప్రభుత్వాలను దారికి తీసుకొచ్చేందుకు కొత్త మార్గాలు వెదకాలి.

# బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటు-లో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.

## తెలంగాణ శాసనసభ ముందుకు ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ లో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది.

ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం.. తితిదే అనుమతి

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం కల్పించేందుకు అనుమతించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) వెల్లడించింది. ఈ మేరకు తితిదే ౦౦ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటనలో పేర్కొంది. తెలంగాణ నేతల సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఆది, సోమవారం (సోమ, మంగళవారం దర్శనాలకు) మాత్రమే లేఖలు స్వీకరిస్తామని తెలిపింది. బుధవారం, గురువారం రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు (ఏ రోజుకు ఆ రోజే) లేఖలు అనుమతిస్తామని స్పష్టం చేసింది. నిర్దేశిత రోజుల్లో ప్రజాప్రతినిధులకు సంబంధించి ఒక లేఖ మాత్రమే (ఆరుగురు భక్తులకు మించకుండా) స్వీకరిస్తామని వెల్లడించింది. ఈ విధానం మార్చి 24 నుంచి అమలు చేయనున్నట్లు తితిదే వెల్లడించింది.

ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఏపీ ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు స్వీకరిస్తున్నారు. ఇకపై శనివారం (ఆదివారం దర్శనం కోసం) స్వీకరించనున్నట్లు తితిదే పేర్కొంది. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలు, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో పెట్టుకొని, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని తిరుమల తిరుపతి దేవస్థానానికి సహకరించాలని కోరింది.

# విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి


**ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డే**

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిందని, ఈ ప్రక్రియను గత ఏడాది ఫిబ్రవరి 4 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 4 వ తేదీ వరకు పూర్తి చేసిందని సీఎం చెప్పారు. ఇందుకోసం ప్రతి ఏటా ఫిబ్రవరి 4న రాష్ట్రంలో సోషల్ జస్టిస్ డే జరుపుకొందామని చెప్పారు. వివాదాలకు తావు లేకుండా ఈ బిల్లు అమలయ్యే వరకు అందరం కలిసి శ్రమిద్దామని సీఎం పిలుపునిచ్చారు.

**రాష్ట్రంలో 56.33% బీసీలు**

తెలంగాణలో బీసీల లెక్క తేలిందని, రాష్ట్రంలో 56.36% మంది బీసీలు ఉన్నారని సీఎం చెప్పారు. వారికి 42% రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లుగా తెచ్చామన్నారు. ఈ తీర్మానం సందర్భంగా చర్చలో పాల్గొని సలహాలు ఇచ్చిన గంగుల కమలాకర్, హరీశ్ రావు, పాయల్ శంకర్, కూనంనేని సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తుది ఎంపిక జాబితా విడుదల



తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామక పరీక్ష తుది ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతిగృహాల్లో 581 సంక్షేమ వసతి గృహాల అధికారుల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను టీజీపీఎస్సీ(%ు+ూాజ%) సోమవారం వెల్లడించింది. ఈ పోస్టులకు గతేడాది జూన్ 24 నుంచి 29 వరకు కంప్యూటర్ ఆధారిత రాతపరీక్షలు (సీబీఆర్‌టీ) నిర్వహించిన అధికారులు.. ఆ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసిన విషయం తెలిసిందే. ఈ పోస్టులకు మొత్తంగా 1,45,359మంది దరఖాస్తు చేసుకోగా.. 82వేల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు.

మొత్తం 581 పోస్టులకు గాను 574మందిని ఎంపిక చేసినట్లు టీజీపీఎస్సీ విడుదల చేసిన ప్రొవిజినల్ సెలెక్షన్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. వీరిలో 561మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 1, 2, లేడీ సూపర్‌వైజర్ పోస్టులకు ఎంపిక కాగా.. 13మంది వార్డెన్, మాట్రన్ గ్రేడ్ 1, గ్రేడ్-2 పోస్టులకు ఎంపికయ్యారని తెలిపింది. ఎంపికైన అభ్యర్థులకు సంబంధించి ఉద్యోగ నోటిఫికేషన్/నిబంధనలకు అనుగుణంగా ఎంక్వైరీ సహా తదుపరి ప్రక్రియలను పూర్తి చేసి పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

## భారత్-న్యూజిలాండ్ నిర్ణయం

ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిష్టోఫర్ లక్సన్ తో భేటీ-అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజిలాండ్‌లోని ఎన్‌ఆర్‌ఐలు నిలుస్తున్నారని ప్రశంసించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# సెంట్రల్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

జిల్లా సెంట్రల్ బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ సీఈఓ ఆదిత్యనాథ్ అన్నారు. సోమవారం చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగా బ్రాంచ్ ఏర్పాటు-కు కావలసిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చింతకానిలో త్వరలోనే బ్రాంచ్ ఏర్పాటు- చేస్తామన్నారు. ఈ ప్రాంత రైతులకు వ్యవసాయ రుణాలు, ఎల్టి లోన్లు, బంగారు తాకట్టు- రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ రుణాలన్ని సెంట్రల్ బ్యాంక్ ద్వారా సహకార సంఘాలకు అందజేయడం జరుగుతుందన్నారు. సెంట్రల్ బ్యాంక్ కల్పించే బ్యాంకు సౌకర్యాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం, బ్రాంచ్ మేనేజర్ చైతన్య, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, చింతకాని సహకార సంఘం చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, డైరెక్టర్లు కిలారి మనోహర్ బాబు, నన్నక కోటయ్య, వలమల రామారావు, సీఈఓ మారగాని శ్రీనివాసరావు, సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారామతో ఎవరికి ఉపయోగం

## తెలంగాణ ఆదివాసి సంక్షేమ పరిషత్

సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను తరలించేది జిల్లా ప్రజల సౌకర్యార్థమా లేక మంత్రుల సాగు భూములకా అని తెలంగాణ ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు ప్రశ్నించారు. కారేపల్లి మండల కేంద్రంలో గల కొమరం భీమ్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం వల్ల పినపాక, కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు తమ బీడు భూములు సాగు భూములుగా మారుతాయని ఎంతో ఆశపడ్డారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశలను నిర్వీర్యం చేస్తూ ఏజెన్సీ ప్రాంతాలకు చుక్క నీళ్లను ఇవ్వకుండా అన్యాయానికి గురిచేస్తుందన్నారు. ఏజెన్సీ ప్రాంత నీళ్లను ఖమ్మం జిల్లాలోని మంత్రులు పొంగులేటి, తుమ్మల, భట్టిల భూములకు ఉపయోగపడే విధంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత హక్కులను కాపాడాల్సిన ఇల్లెందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివాసీల రక్షణ గురించి మాట్లాడక పోవడంతో పాటు- పాలక ప్రభుత్వానికి వత్తాసు పలికే విధంగా ఈ ప్రాంత శాసనసభ్యులు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కాల్వలు తవ్విన రైతుల భూముల్లో చుక్క నీళ్లు ముట్టే పరిస్థితులు లేవన్నారు. జిల్లాలో నలుగురు ఆదివాసి ఎమ్మెల్యేలు ఉండి కూడా సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు తరలిస్తుంటే చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు జిల్లా రైతులందరి భూములకు అందే వరకు ఎమ్మెల్యేల కార్యాలయాలను ముట్టడించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఈసాల సురేశ్, పూనెం శివరాం, వాగబోయిన చంద్రయ్య దొర, చీమల వెంకటేశ్వర్లు, రామచంద్రు పాల్గొన్నారు.

# డీ లిటిటేషన్‌పై ఉమ్మడి పోరు

## కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది.డిప్యూటీ- సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్‌ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుపున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంధ్భరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్ కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకోమని ప్రభుత్వం తనకు చెప్పిందన్నారు. డీలిమిటేషన్‌పై ఐక్యంగా పోరాడాలని ప్రాథమికంగా నిర్ణయించామని తెలిపారు. ఇది డీలిమిటేషన్ విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా చేస్తోన్న పోరాటంలో తొలి అడుగు అని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగు తాయన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ డెలిగేషన్ వెళుతుందని.. ఈ బృందంలో అన్ని పార్టీల నుండి ఒక్కొకరు హాజరవుతారని తెలిపారు. ఇక.. ఈ సమావేశానికి బీఆర్‌ఎస్, బీజేపీ డుమ్మా కొట్టడంపైన ఆయన స్పందించారు. అఖిల పక్ష సమావేశానికి పార్టీల గైర్హాజరు తాత్కాలికమేనని.. భవిష్యత్తులో అన్ని పార్టీలు కలిసి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ విషయంలో అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో చివరకు అందరం ఒక్క దగ్గర కలుస్తామని పేర్కొన్నారు. అయితేకాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదని మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్‌ఎస్ నేతలు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీ లిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాళ్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY
మంగళవారం మార్చి 18 2025

## పట్టణ అభివృద్ధికి పన్నులు సకాలంలో చెల్లించాలి.... మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు

**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 17**



బాన్సువాడ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ ఇంటి పన్నులు, వృత్తి వ్యాపార లైసెన్స్ లు కలిగిన ప్రతి ఒక్కరు సకాలంలో పన్నులు చెల్లించినట్లయితే పట్టణ అభివృద్ధికి సహకరించినట్లు అవుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పన్నులు చెల్లించడంలో ప్రజలు అలసత్వం వహిస్తున్నారని, సకాలంలో పనులు చెల్లించని వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఎల్ఆర్ఎస్ కోసం గతంలో 1000 రూపాయలతో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఈ నెల 31 తేదీలోపు 25% రిబెట్ తో కట్టుకునేందుకు వెసులుబాటు కల్పించడం జరిగిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.. గీత



**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 17**

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామపంచాయతీలో సోమవారం ఎన్జీవో సాధన ఆర్గనైజేషన్ గీత గ్రామంలో జరిగిన వివాహాల రికార్డు వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, బాలికలపై అగత్యాలకు పాల్పడుతూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ షాబుద్దీన్, సిబ్బంది చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు కు ఛార్జ్ మెమో...

**కబురు న్యూస్,బోధన్ మార్చి 17..**




బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబుకు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య చార్జి మెమో జారీ చేశారు. బోధన్ నియోజకవర్గం రెంజల్ మండలం ధూపల్లి గ్రామానికి చెందిన బోయి భాగ్య గత నెల 13న ఎడపల్లి మండలం జానకంపేట గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని తిరుగు ప్రయాణంలో తన పర్సు పోయిందని రూరల్ సీఐ విజయ్ బాబుకు ఫిర్యాదు చేయడంతో విజయ్ బాబు తనను లాఠీతో వాతలు వచ్చేలా కొట్టారని జిల్లా కలెక్టర్,మానవహక్కుల కమిషన్ కు భాధిత మహిళ భాగ్య ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య విచారణ చేపట్టి సోమవారం బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా చార్జ్ మెమో జారీ చేశారు.

## మైనార్టీల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే బిజెపికి బుద్ధి చెప్తాం

- తక్షణమే వక్ఫ్ బోర్డు సవరణను నిలిపివేయాలి...
- మైనార్టీలు తిరగబడితే తట్టుకోలేరు...
- జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకుడు నజీబ్...

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మార్చి 17 :**



భారతదేశంలో మైనార్టీల అస్తిత్వాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు,మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు నజీబ్ అలీ ఆరోపించారు.సోమవారం నగరంలోని ధర్నా చౌక్ లో ముస్లిం పర్సనల్ లా కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణలపై కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం గల దేశం అని,ఇక్కడ వివిధ మతాల,కులాల,సంస్కృతి సంగమం ఉందన్నారు. బిజెపి పార్టీ కేంద్రంలో విభజించు పాలించు అనే ధోరణిలో ప్రజలను విడదీస్తుందన్నారు.ప్రత్యేకించి ముస్లింలను శత్రువులుగా చూస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశ ముస్లిం పర్సనల్ లా కమిటీ పిలుపుమేరకు సోమవారం నిజామాబాద్ గల్లి నుంచి ఢిల్లీ వరకు నిరసనలు,ధర్నాల వంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకవేళ వక్ఫ్ బోర్డ్ సవరణ ఆపకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజుద్దీన్,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షాబాజ్,మాజీ కార్పొరేటర్ మునవర్ అలీ,నాయకులు సోహెల్ చౌస్,ఉమర్ ఫరూక్,షకీలా అహ్మద్,ముస్తాక్ అహ్మద్,రెహమాన్,షాదుల్లా,హుస్సేన్,మన్సూర్ అలీ తోపాటు వివిధ మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మాదక ద్రవాలపై విద్యార్థులకు అవగాహన...









**కబురు న్యూస్,బోధన్ మార్చి 17..**

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు మత్తు పదార్థాలపై, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, సాయి ఆదర్శ యువతీ మండలి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధుల పట్ల, చట్టాల గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సురేష్, బోధన్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ఐసీటీసీ కౌన్సిలర్ రాజన్న, సాయి ఆదర్శ యువతి మండలి అధ్యక్షురాలు పద్మాసింగ్, రాజన్న, న్యాయవాది కళ్యాణి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆశ్రయం కల్పించాలని తహాసిల్దార్ కు వినతి



**కబురు న్యూస్ బీర్కూర్ మార్చి 17**

బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన పిడుగు సాయమ్మ, శాంతవ్వ, గంగవ్వలకు చెందిన నివాసపు ఇండ్లు విద్యుత్ ఘూతానికి గురై కాలిపోవడంతో నిరాశ్రయులైన వారికి నివాసపు ఇండ్లు అందించాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ శ్రీలతకు బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సాయికిరణ్, యోగేష్, హన్మాండ్లు, రాజు, సాయిబాబా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు తప్పనిసరి... దుబాస్ రాములు



**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 17**

బాన్సువాడ డివిజన్లోని భవన నిర్మాణ కార్మికులు ప్రతి ఒక్కరు లేబర్ కార్డు కలిగి ఉన్నట్లయితే కార్మిక శాఖ యొక్క ప్రయోజనాలు చేకూరుతాయని ఏఐటీయూసీ జిల్లా నాయకులు దుబాస్ రాములు అన్నారు. బాన్సువాడ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ లేబర్ కార్డు చేసుకోవాలని, లేబర్ కార్డు వలన ఎన్నో ఉపయోగాలు ఉంటాయన్నారు. కార్మిక శాఖ ద్వారా గుర్తింపు పొందిన యూనియన్ ద్వారానే లేబర్ కార్డు చేసుకోవాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. లేబర్ కార్డు ద్వారా వివాహానికి, ప్రసవించిన వారికి, ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి లేబర్ కార్డు ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాములు, ఆగమయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి మార్క్ అవుట్ ఇవ్వాలి... జిల్లా కలెక్టర్

**కబురు న్యూస్ కామారెడ్డి మార్చి 17**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇండ్లు నిర్మించుకునే నిరుపేదలకు వెంటనే మార్క్ అవుట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని సంబంధిత శాఖ అధికారులతో కలిసి సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్, పన్నుల వసూలు, తాగునీరు ఉపాధి హామీ పథకం నర్సరీ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు లబ్ నిరుపేద లబ్ధిదారులు సిద్ధంగా ఉంటే వెంటనే మార్క్ అవుట్ ఇవ్వాలని, మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభం చేయడం జరిగిందని, లేఔట్లు ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 31 నాటికి 25% రిబేట్ ఉన్నందున దరఖాస్తుదారులకు అవగాహన కల్పించి చెల్లించేందుకు ప్రోత్సహించాలని తెలిపారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు డబ్బులు చెల్లించే విధంగా కృషి చేస్తూ, గ్రామాలలో తాగునీటి ఎద్దడి, నర్సరీల నిర్వహణ, సీసీ రోడ్డు పనులు నెలాఖరులోగా పూర్తిచేసే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జెడ్పి సీఈఓ చందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు... విద్యాధికారి సలాం

**కబురు న్యూస్ కామారెడ్డి మార్చి 17**



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం భౌతిక శాస్త్రం, అర్థశాస్త్రం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా నోడల్ అధికారి సలాం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ గ్రూప్ కు సంబంధించిన 8217 విద్యార్థులకు గాను 7964 మంది విద్యార్థులు హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 2086 మంది విద్యార్థులకు గాను 1928 మంది విద్యార్థులు హాజరైనట్లు, మొత్తం 411 మంది విద్యార్థులు గైరాజరైనట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు ప్యాడ్లూ, పెన్నులు పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు సంజీవ్



**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 17**

బాన్సువాడ మండలంలోని చిన్న రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం గతంలో విధులు నిర్వహించిన హిందీ ఉపాధ్యాయులు సంజీవ్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరప్ప, నక్క ప్రవీణ్, గ్రామ నాయకులు మోహన్ రెడ్డి, అంజయ్య, చంద్రశేఖర్ గౌడ్,విట్టల్, బాపురెడ్డి,నరసింహారెడ్డి, ఫరీద్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిఎస్ కే ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందజేత

**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 17**



బాన్సువాడ పట్టణంలోని కొనబాన్సువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్బిఎస్ కే ఆధ్వర్యంలో 15 మంది పాఠశాల విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి మొబైల్ ఫోన్లకు అంకితం కాకుండా చదువుపై శ్రద్ధ చూపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, ఫార్మసిస్ట్ సంధ్య, వసంత్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అపార్ ఐడి త్వరితగతిన పూర్తి చేయాలి..

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మార్చ్ 17 :**



విద్యార్థులు అపార్ ఐడి త్వరితగతిన పూర్తి చేయాలని దక్షిణ మండల నిజామాబాదు ఎంఈఓ సాయి రెడ్డి తెలిపారు. నిజామాబాద్ లోని బర్కత్పురా పాఠశాలను ఆయన సోమవారం తనిఖీ చేశారు.పాఠశాలలో అపార్ ఐడి వివరాలను, రికార్డులను పరిశీలించారు.రెండు రోజుల్లో ఆపార్ ఐడి పూర్తి చేయాలని పాఠశాల సిబ్బందికి ఆదేశించారు.అన్ని పాఠశాలలో అపార్ ఐడి పూర్తికానిచో చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆధార్లో ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మార్సిలో సంప్రదించాలన్నారు.అలాగే ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని కొన్ని పాఠశాలలో ఇప్పటివరకు అరవై శాతం అపార్ ఐడి పూర్తి కాగా,మరికొన్ని పాఠశాలలో తొంబై శాతం పూర్తయిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దీపమాల, వైస్ ప్రిన్సిపల్ మొహమ్మద్ హుస్సేన్ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# భూపతిరెడ్డిని విమర్శించే స్థాయి దినేష్ కు లేదు

- రూరల్ అభివృద్ధి కి 300 కోట్ల నిధులు...
- రూరల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు...



**కబురు న్యూస్,నిజామాబాద్ రూరల్, మార్చి 17 :**
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డిని విమర్శించే స్థాయి దినేష్ కులచారికి లేదని,రాజకీయ గురువులు మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లను మోసం చేసిన వ్యక్తి దినేష్ కులచారి అని పిసిసి డేలిగేట్ శేఖర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. రూరల్ క్యాంప్ కార్యాలయంలో పిసిసి డేలిగేట్ శేఖర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,డిచ్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృత్ పూర్ గంగాధర్ లు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నో అవకతవకలు చేసిన దినేష్ ను రెండేళ్ల తరువాత రెన్యువల్ చేయకుండా బాజిరెడ్డి ఆపివేశారని గుర్తు చేశారు. రాజకీయ ఓనమాలు నేర్పిన మండవ వెంకటేశ్వరరావును, ఏఎంసీ పదవి కట్టబెట్టిన బాజిరెడ్డి గోవర్ధన్ లను మోసం చేశారని అన్నారు.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాత్రం 20 ఏళ్లు ఉద్యమంలో పనిచేశారని అన్నారు. ఎమ్మెల్సీ పదవిని సైతం తునప్రయంగా వదలిపెట్టిన గొప్ప నాయకులు భూపతి రెడ్డి అన్నారు.ఉద్యమంలో ఆస్తులు అమ్ముకుని సేవ చేశారని అలాంటి గొప్ప ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని అన్నారు.మాటలు సరిగా మాట్లాడడం నేర్చుకోవాలని హెచ్చరించారు.ప్రతి పక్షంలో ఉన్నపుడు విమర్శ చేయడం సహజమే కానీ దినేష్ భాష తీరు సరిగా లేదని అన్నారు. ఇటుక బట్టీల ఎమ్మెల్యే అని మాట్లాడటం సరి కాదని,మా ఎమ్మెల్యే అవినీతి కి ఆమడ దూరంలో ఉంటారని, అభివృద్ధికి ముందు ఉంటారని అన్నారు.డాక్టర్ గా సంపాదించుకునే అవకాశం ఉన్న సమాజ సేవకోసం వృత్తిని పక్కకు పెట్టీ సమాజ సేవ కోసం ప్రజా క్షేత్రంలోకి వచ్చిన గొప్ప నేత భూపతి రెడ్డి అన్నారు.బీజేపీ నాయకులు మాత్రం సమాజంలో మత కల్లోలాలు సృష్టించేలా చూస్తున్నారన్నారు. అన్ని కులాలు అన్ని మతాలను ఒకే విధంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.బీజేపీ గెలిచిన పదేళ్లలో జిల్లాకు ఏమి చేశారాని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీకి తగిన గుణపాఠం నేర్పాలని ప్రజలను కోరారు.ఈ విలేకరుల సమావేశంలో డిచ్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృత పూర్ గంగాధర్,డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి,డిచ్పల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి,ఇందల్వాయి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్,భోజన్న,సాం సన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజలింగం,ముల్లంగి గంగారెడ్డి,యువజన నాయకుడు ఏశాల మహేందర్,సంతోష్ రెడ్డి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మజీపేట్ చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ..



**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 17**
బాన్సువాడ మండలంలోని హన్మజీపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న శివాజీ విగ్రహ ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన బిజెపి నాయకులు కోనేరు శశాంక్



**కబురు న్యూస్ వర్ని మార్చి 17**
వర్ని మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలో పేదింటి కుటుంబానికి చెందిన వడ్ల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం బీజేపీ నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి పిల్లల చదువుకు కావలసిన సహాయాన్ని కోనేరు శశాంక్ ట్రస్ట్ ద్వారా అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ పార్టీ మండల అధ్యక్షుడు హరికృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సురవరం పేరు ఉస్మానియా యూనివర్సిటీకి పెట్టాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, మార్చి 17 :**
తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పేరు మార్పు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకస్తున్నామన్నారు.ఇది తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఒక అవివేకపు చర్య అని తెలుగు యూనివర్సిటీ అంటేనే గుర్తుకు వచ్చేది పొట్టిశ్రీరాములు అన్నారు. యూనివర్సిటీ పేరు మార్పును రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలనీ సూచించారు. పొట్టి శ్రీరాములు త్యాగం మర్చిపోలేని చరిత్ర అన్నారు. పొట్టి శ్రీరాములు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాదని,దేశం గర్వించే మహనీయులలో ఒకరని స్వాతంత్ర పోరాటంలో గాంధీ తో కలిసి పనిచేసి,ఖాదీ ఉద్యమం,ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. అహింసా మార్గం,పట్టుదల,ధైర్యం దేశానికి మార్గదర్శిగా నిలిచాయన్నారు. పొట్టి శ్రీరాములు దళితుల హక్కుల కోసం నిరాహార దీక్ష చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు కేవలం భాషాపరమైన ఉద్యమం కోసం మాత్రమే కాకుండా,దళితులహక్కుల కోసం అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులని,దళితులను గుడులలోకి ప్రవేశింపచేయాలనీ నిరాహార దీక్ష చేసి మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి గొప్ప సంస్కృతి శాస్త్రవేత్త,సమాజ సేవకులు. వారిని గౌరవించడాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నాం అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పత్రిక సంపాదకులుగా,పరిశోధకులుగా,పండితులుగా,రచయిత గా,క్రియాశీలక ఉద్యమకారునిగా నిజాం నిరంకుశ పాలనలో తెలుగు వారిపై జరుగుతున్నా అఘూత్యాలను,అవమానాలకు వ్యతిరేకంగా తన కలం తో ప్రజలను చైతన్యం చేసిన మహనీయులు సురవరం ప్రతాపరెడ్డి అన్నారు. అలాంటి మహనీయుని పేరు చిరస్థాయి గా తెలంగాణ బిడ్డల గుండెల్లో నిలవాలంటే ప్రతేక తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ఉస్మానియా యూనివర్సిటీ కి అతని పేరు పెట్టాలని డిమాండ్ చేసారు.

# సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఆశ వర్కర్లు



**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 17**
ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఖలీల్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల కనీస వేతన 18వేల రూపాయలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ సభ్యులు పద్మ, వరలక్ష్మి, సుమలత, గంగమని, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ది మాదిగల వ్యతిరేక పాలన

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, మార్చి 17 :**




ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క తీరును నిరసిస్తూ జరుగుతున్న నిరసన దీక్షలు సోమవారం ఆరవ రోజుకు చేరుకున్నాయని ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ తెలిపారు. ఈ దీక్షకు జామతే ఇస్లాం, ఎంబిటీ ముస్లిం సంఘాలు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నాయి.ఈ సందర్భంగా కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం పీఠం ఎక్కిందే మాదిగలను మోసం చెయ్యడానికి అన్నట్లు ఉందన్నారు.ఎందుకంటే ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఒకవైపు స్వాగతిస్తునే ఇంకో వైపు డీఎస్సీ ఫలితాలు విడుదల చెయ్యడం జరిగిందని తెలిపారు. డా. షమీం అక్తర్ ని ఏకసభ్య కమిషన్ చైర్మన్ గా నియమించి, రిపోర్ట్ తీసుకొని అది శాస్త్రీయంగా లేదని మంద కృష్ణ మాదిగ నుంచి వినతి వస్తె మళ్ళీ ఒక నెల రోజులు గడువు పెంచి మళ్ళీ అదే రిపోర్ట్ ను యధాతథంగా పెట్టడం అంటే మాదిగలను మోసం చెయ్యడమే అవుతుందని తెలిపారు.ఆ తర్వాత బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో మార్చ్ 12 నాడు వర్గీకరణ చట్టం తీసుకొస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత మాల సంఘాలు ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని, ఆర్పీఐ అధ్యక్షులు, ఎంపీ రాందాస్ హతవలెని కలిసి వర్గీకరణ చట్టాన్ని తెవొద్దు అని చెప్పడంతో అలాగే సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి డా. షమీం అక్తర్ రిపోర్టును రద్దు చెయ్యాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందుకే మార్చ్ 12 నాడు రావాల్సిన బిల్లు మార్చ్ 17 కు జరిగిందన్నారు. మార్చ్ 18 నాడు బిల్లు పెడుతామని కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇలా ప్రతి సారి మాదిగ సమాజాన్ని మోసం చేస్తే మాదిగలు ప్రభుత్వానికి దూరం అవుతారని హెచ్చరించారు. ఇందులో కొంత మంది మాదిగ జాతి ద్రోహులు చేరి మాదిగ జాతిని అయోమయానికి గురి చేస్తున్నారన్నారు.ఈ దీక్షలో ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ ప్రవీణ్ మాదిగ,ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున,సత్తెక్క,ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు స్వప్న మాదిగ,ఎంఆర్పీఎస్ టౌన్ అధ్యక్షులు మహేష్ మాదిగ,ఎంఆర్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు శేఖర్ మాదిగ,విక్రమ్ మాదిగ,వినీత్ మాదిగ,జమాతే ఇస్లాం నాయకులు హుస్సేన్,మాజీ కార్పొరేటర్ ఎంఏ ముకీత్,ఎంబీటి జిల్లా సెక్రటరీ షేఖ్ అమ్జిద్,సామాజిక కార్యకర్త వసి అహ్మద్,జహీరుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధిలో అన్ని జిల్లాలకు సముచిత స్థానం కల్పిస్తాం

- మంత్రి జూపల్లీ కృష్ణారావు...
- శ్రీరాం సాగర్ బ్యాక్ వాటర్ లో పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తాం...

**కబురు న్యూస్,నిజామాబాద్,మార్చ్ 17 :**
తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఎకో టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని,టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నాయని,పర్యాటక



అభివృద్ధిలో అన్ని జిల్లాలకు సముచిత ప్రాధన్యత కల్పిస్తామని పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.సోమవారం శాసన సభలో శ్రీ రాంసాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ లో పర్యాటక అభివృద్ధి పై ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు.ఎస్ఆర్ఎస్పీ బ్యాక్ వాటర్ లో పర్యావరణ (ఎకో) పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఉమ్మెడ గ్రామ సమీపంలోని 1.20 ఎకరాల భూమిని, అదేవిధంగా జలాల్ పూర్ గ్రామ పరిధిలోని 3 ఎకరాల భూమిని ప్రభుత్వం తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థకు అప్పగించిందని పేర్కొన్నారు.తదుపరి పనులను తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చేపట్టనుందని మంత్రి వెల్లడించారు.26

# పోచారం రిజర్వాయర్,నాగన్న మెట్ల బావిని అభివృద్ధి చేస్తాం

- శాసన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు...



**కబురు న్యూస్,నిజామాబాద్,మార్చ్ 17 :**
నాగిరెడ్డి పేట మండలంలోని పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? లింగంపేట గ్రామంలోని ప్రాచీన దిగుడు మెట్ల నాగన్న బావిని పునరుద్ధరించి పరిరక్షించడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అసెంబ్లీ లో అడిగిన ప్రశ్నకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బదులిచ్చారు. పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ ఉన్నాయని గమ్యస్థానంగా అభివృద్ధి చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. ప్రాచీన దిగుడు మెట్ల నాగన్న బావి అభివృద్ధి ప్రతిపాదిన ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. పోచారం రిజర్వాయర్, నాగన్న బావి అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, పోచారంలో రవాణ , బోటింగ్, పార్కింగ్, ట్రెక్కింగ్, చిన్న పిల్లల కోసం ఆటలు, నాగన్న బావి వద్ద ఫుడ్ కోర్టు, లైటింగ్, సీలింగ్ ఏర్పాటు, తదితర అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

# బాన్సువాడ లో అక్రమ ఇండ్లు అవినీతిపై ఫిర్యాదులు ఫుల్... చర్యలు నిల్

**- బాన్సువాడకు అధికారులు మారుతున్న వారి తీరు మారడం లేదు...**

**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 17**
బాన్సువాడ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన, రెవిన్యూ డివిజన్ గా మారిన అధికారులు మారుతున్నారు గాని వారి పనితీరు మాత్రం మారడం లేదని పట్టణ ప్రజలు గతంలో అధికారులు స్థానిక నాయకులు చెప్పిన విధంగా అవినీతి అక్రమాలకు వంత పాడి బాన్సువాడ భూకబ్జాలకు, అవినీతి అక్రమాలకు నిలయమైందని ప్రజలు ఆవేదన చెందుతుంటే, రెవెన్యూ డివిజన్ గా మారి ఉన్నత అధికారులు వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపుతారు అనుకుంటే క్షేత్రస్థాయిలో అధికారుల చర్యలు మాత్రం ఏమాత్రం కనిపించకపోవడంతో ప్రజలు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలో అక్రమ ఇండ్లు, భూ కబ్జాలపై పట్టణ ప్రజలు సబ్ కలెక్టర్, రెవిన్యూ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు ఫుల్ చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడంలో మాత్రం శూన్యంగా వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు.. పట్టణంలో సామాన్యుడు తన సొంత స్థలంలో నిర్మాణాలు జరపాలంటే సవా లక్ష కొర్రీలు పెడుతూ ఇబ్బందులు పెట్టే సంబంధిత శాఖల అధికారులు, ప్రభుత్వ స్థలాల్లో యదేచ్చగా ఇండ్లను నిర్మిస్తూ,ఇంటి నంబర్లను వేస్తూ యదేచ్ఛగా రిజిస్ట్రేషన్లు జరిపి విక్రయాలు జరుపుతున్న సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. బాన్సువాడ పట్టణం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారాగానే భూముల ధరలు పెరగడంతో అక్రమార్కుల కన్ను బాన్సువాడ ప్రభుత్వ స్థలాలపై పడింది. బాన్సువాడ మున్సిపల్



పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ, బీడీ వర్కర్స్ కాలనీ, డబల్ బెడ్ రూమ్ కాలనీలలో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ఇంటి నిర్మాణాలు జరిపి నివాసం ఉంటూ సంబంధిత అధికారులను మచ్చిక చేసుకుని ముడుపులు అందిస్తూ అక్రమ నిర్మాణాలను సక్రమంగా జరుపుతూ ప్రభుత్వ స్థలాలు ఉన్న ఇండ్లను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.

**ప్రభుత్వ స్థలాల్లో యదేచ్ఛగా ఇళ్ల నిర్మాణాలు**

మున్సిపల్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీలో గత సంవత్సర క్రితం రెండు ఇండ్లు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరపడంతో ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఆ ఇండ్ల వైపు కన్నెత్తి చూడకపోవడం సంబంధిత శాఖల అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. అలాగే ఎటువంటి అనుమతులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు సైతం విద్యుత్ కనెక్షన్ ఇస్తుండడం పట్ల పేద ప్రజలు అ సహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా నిర్మించిన రెండు ఇండ్లపై ఇటీవల జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ లకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేయడంలో ఆంతర్యం ఏమిటని పలువురు అభిప్రాయపడుతున్నారు. బీడీ వర్కర్స్ కాలనీలో సైతం ఒక శాఖలో పనిచేసే ఉద్యోగి ప్రభుత్వ స్థలంలో యదేచ్చగా నిర్మాణం జరిపి ఇంటిలో నివాసం



ఉంటున్న ఇప్పటివరకు అటువైపు అధికారులు చూడకపోవడం శోచనీయం. బీడీ వర్కర్స్ కాలనీలో స్థానికేతరులకు ఇండ్లను కట్టబెట్టడం, నిజమైన పేదవారికి ఇచ్చిన ఇండ్లను ఖాళీ చేయించి ఇతరులకు కేటాయించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**బాన్సువాడలో ఖాళీ స్థలం కనపడిందా... యదేచ్ఛగా కబ్జా చేయవచ్చు..**

బాన్సువాడ మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా ఖాళీ స్థలం కనిపిస్తే చాలు యదేచ్ఛగా వారికి అధికార పార్టీ నాయకుల అండదండలు ఉంటే ఖాళీ స్థలంలో నిర్మాణాలు జరిపి వాటికి అధికారికంగా అన్ని పత్రాలు తమ వద్దకు వచ్చే విధంగా చూసుకోవడంలో బాన్సువాడ అధికారులు ముందుంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొందరు అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేస్తుంటే, మరి కొంతమంది అధికారులు నీతి నిజాయితీగా పని చేస్తూ తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్న వారిని రాజకీయ నాయకులు, తోటి అధికారులు చులకన భావం చూస్తున్నారని నీతి నిజాయితీగల అధికారులు లో లోపల మధనపడుతున్నారు. అవినీతి అక్రమాలపై ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నవారికి అధికారులు అందలమెక్కిస్తున్నారని, ఏదో ఒక రోజు అధికారులు తాము చేస్తున్న అవినీతి అక్రమాలకు వారు శాఖపరమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు బాన్సువాడ లో జరుగుతున్న అక్రమ ఇండ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్న వారిని, అక్రమాలకు వంతపడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు ఫుల్... చర్యలు నిల్**

బాన్సువాడ పట్టణంలో జరుగుతున్న అవినీతి, భూ కబ్జాలు, అక్రమాలపై ప్రజలు సంబంధిత సబ్ కలెక్టర్కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఫిర్యాదుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపవలసిన సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదుదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు బాహాటంగా వాపోతున్నారు. అవినీతి అక్రమాలు చేసే వారికి అధికారులు వంత పాడుతుండడంతో పేదవారికి న్యాయం అందని ద్రాక్షగా మిగిలిపోతుందని, అధికారులు రాజకీయ నాయకులు అక్రమాలు చేసే వారికి అండగా నిలుస్తు ఉండడం పట్ల ప్రజల్లో అధికారుల పట్ల చులకన అవుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నత అధికారులు తమ శాఖకు వచ్చే ఫిర్యాదుల పట్ల ఫిర్యాదుదారునికి సమాధానం చెప్పి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలని లేని పక్షంలో ప్రజా కోర్టులో అధికారులు బలి పశు వులవుతారన్నారు.

## పదవ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ కు వినతి

**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 17**



ఈనెల 21 తేదీ నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా, పరిషత్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావుకు విద్యార్థి సంఘ నాయకులు రవీందర్ గౌడ్, దత్తు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా, వేసవి కాల దృష్ట్యా మంచినీటి వసతి తో పాటు, ఫ్యాన్లు ఉండేలా చూడాలన్నారు.

## దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం దరఖాస్తుల పరిశీలన...

**కబురు న్యూస్,బోధన్ మార్చి 17..**
దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నాన్ బ్యాంకు లింకేజీ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో హాజరు కావాల్సిందిగా పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుదారులు 18 మార్చిన ఉదయం 11 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు జతల జిరాక్స్ కాపీలతో మున్సిపల్ కార్యాలయంలో హాజరు కావలసిందిగా ఆయన సూచించారు.

## విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి....



**కబురు న్యూస్,బోధన్ మార్చి 17..**
రాబోయే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణతతో రాణించాలని వసతి గృహ సంక్షేమ అధికారిణి లలిత పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని రాకాసిపేట్లో గల సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సంక్షేమ అధికారిణి లలిత మాట్లాడారు. వసతి గృహంలో ఉంటున్న 9వ తరగతి విద్యార్థినిలు 10వ తరగతి విద్యార్థినిలకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహ విద్యార్థినిలు అధికారిణి లలిత కు పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## దివ్యాంగులకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు

**- దివ్యాంగ విద్యార్థులకు పది పరీక్ష మార్కుల్లో మినహాయింపు...**
**- బరువుగా భావించకుండా బాధ్యతగా భావించాలి సేవ చేయాలి...**
**- దివ్యంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ...**
**- జిల్లా విద్యాధికారి పార్శి అశోక్...**

**కబురు న్యూస్ నిజామాబాద్ స్పోర్ట్స్,మార్చ్ 17 :**
దివ్యాంగ విద్యార్థులకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు ఉండటం తో పాటు పది పరీక్ష మార్కుల్లో పాస్ మార్కుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపును ఇస్తోందని జిల్లా విద్యాధికారి పార్శి అశోక్ పేర్కొన్నారు. దివ్యాంగుల సేవను తల్లిదండ్రులు, సహిత విద్యా విభాగం ఉద్యోగులు బరువుగా భావించకుండా బాధ్యతగా భావించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని న్యూ హౌజింగ్ బోర్డ్ కాలనీలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ లో జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలింకో) సంయుక్తంగా దివ్యాంగ విద్యార్థులకు సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం జిల్లా కోర్డినేటర్ పడకంటి శ్రీనివాస్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ శిబిరంలో జిల్లా విద్యాధికారి పార్శి అశోక్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. దివ్యంగుల అవసరాన్ని గుర్తించి సహాయ ఉపకరణాలు



అందజేస్తున్న ఆలింకో వారికి ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలిపారు. దివ్యాంగులను వారి తల్లిదండ్రులను శిబిరానికి రప్పించడంలో కృషి చేసిన ఐఈఆర్పీ లకు అభినందలు తెలియజేశారు. అంతకు ముందు కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గత ఏడాది ఆగష్టు లో శిబిరం నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 600 మంది దివ్యాంగ విద్యార్థులను ఆలింకో నిపుణులు పరీక్షించి 275 మందికి వివిధ సహాయ ఉపకరణాలు అవసరం అని నిర్ధారించారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆలింకో నిధులు రూ. 23 లక్షల28 వేల 379 విలువైన పరికరాలను పంపిణీ చేస్తున్నామన్నారు. మొదటి సారిగా కోటగిరి మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థి ముత్యపు వార్ ఈశ్వర్ కి బ్యాటరీ సైకిల్, నిజామాబాద్ రూరల్ కి చెందిన షేక్ అవెజ్ కు సెల్ ఫోన్ సైతం మంజూరయ్యాయి అని పేర్కొన్నారు. వీటితో పాటు 17 బ్రెయిలీ కిట్స్ , 44 హీరింగ్ ఎయిడ్స్ , 63 వీల్ చైర్స్, 87 ఎమ్మార్ కిట్స్, 8 ట్రై సైకిల్స్, 5 రోలేటర్స్ , 51 ఇతర పరికరాలు మంజూరు అయ్యాయన్నారు.. భవిత కేంద్రాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన దివ్యాంగ విద్యార్థులకు మంజూరు అయిన ట్రావెలింగ్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, బాలికలకు స్టైఫండ్, రీడర్ అలవెన్స్ త్వరలో విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయన్నారు. చంద్ర శేఖర్





కాలనీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి, ఎతేశాముల్లా తో పాటు ఆలింకో నిపుణులు సిబాసిస్ పట్నాయక్, రిషి , ఆరుల్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని నింపుతూ పరికారాలపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. డీఎం అండ్ హెచ్ వో ఆధ్వర్యంలో వైదులు సేవలు అందించారు. అనంతరం దివ్యంగులతో పాటు వారి తల్లిదండ్రులకు ట్రావెలింగ్ అల్లవెన్స్ ఇస్తూ భోజన సౌకర్యాన్ని కలిపించారు. ఈ శిబిరంలో ఐఈఆర్పీ లు ప్రకాష్, లింబాద్రి స్వామి, సంతోష్, శేఖర్, నగేష్ గౌడ్, జలంధర్, కిషన్ సాగర్, ఆనంద్ , కిషన్, లక్ష్మణ్, ప్రసాద్ , రాజ నర్సయ్య , విటలేశ్వర్ , రాజేష్, వర ప్రసాద్, ప్రేమ స్వరూప, శైలజ,మౌలిక, రమాదేవి,రాధిక,వసుంధర,భారతి,సౌమ్య,పద్మజ,లత,ప ద్మ,ముత్తమ్మ శుభారాణి,స్పెషల్ టీచర్లు శ్రీనివాస్ రెడ్డి,గాంగమణి,మురళీ,సురేష్,సోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.పి.ఆర్.డి.ఆధ్వర్యంలో సంతకాల సేకరణ...



**కబురు న్యూస్,బోధన్ మార్చి 17..**
వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ డివిజన్ ఎడపల్లి మండల కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ,



మండల పరిషత్, జిల్లా పరిషత్ లలో వికలాంగులకు నామినేట్ చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రతి మండల కేంద్రంలో గ్రామాలలో సంతకాల సేకరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, కళ్లగడ్డ రాజు, ఉప్పు దేవదాస్ ఉప్పు సాయికుమార్, శ్రీనివాస్,ప్రశాంత్, రాహుల్ కళ్యాణి, బన్నీ దీక్ష, అక్షర, సంధ్య, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి సేవలు పలువురికి ఆదర్శం..



- మాజీ జెడ్పిటిసి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్..

**కబురు న్యూస్, శంకరపట్నం మార్చి 17**
సేవా భావంతో విద్యార్థులను ప్రోత్సహించేందుకు దుర్గపు తిరుపతి సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయని శంకరపట్నం మండల మాజీ జడ్పిటిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. సోమవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం ,శంకరపట్నం మండలం, తాడికల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తాడికల్ గ్రామ నివాసి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి సేవా భావంతో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ను పెన్నులను అందజేయడం పలువురికి ఆదర్శంగా తిరుపతి సేవలు నిలుస్తాయని, శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నం డిప్యూటీ తాసిల్దార్ గా పార్థసారథి..

**కబురు న్యూస్,శంకరపట్నం మార్చి 17**
శంకరపట్నం మండలం డిప్యూటీ తాసిల్దార్ గా కె పార్థసారథి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డిటి పార్థసారథి మాట్లాడారు. సాధారణ బదిలీల్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట డిప్యూటీ తాసిల్దార్ గ విధులు నిర్వహిస్తున్న తనను మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం డిప్యూటీ తాసిల్దార్ గా ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో డీటీగా బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు.



# ప్రపంచ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అమల

**కబురు న్యూస్, గోదావరిఖని ఫిబ్రవరి 17:**
ప్రపంచ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళ విభాగ కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన సిరిమల్లె అమల నియమితులయ్యారు. ఈ మేరకు ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మానవ హక్కుల పరిరక్షణ కోసం, మహిళ హక్కుల కొరకు తన వంతు కృషి చేస్తానని అమల తెలిపారు. అదే విదంగా తన నియామకానికి కృషి చేసిన మానవ హక్కుల సంఘం సభ్యులకు అమల కృత్ఞతలు తెలిపారు.



# విశ్వభారతిలో సెమ్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు:







**కబురు న్యూస్,రామగుండ మార్చి 17:**
రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో సెమ్స్ ఒలంపియాడ్ పరీక్ష సెకండ్ లెవెల్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి . ఈ సందర్భంలో పెద్దపల్లి జిల్లా తరఫున విశ్వభారతిలో ఈ పరీక్ష కేంద్రంలో ఆదివారం పది పాఠశాలలకు సెమ్స్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్ జరిగింది. ఈ పరీక్షల్లో విశ్వ భారతి .నవోదయ ,సెయింట్ జోసెఫ్ ,ప్రగతి హై స్కూల్ ,స్పందన ,గుడ్ మార్నింగ్ ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తదితర పాఠశాలకు పోటీ పరీక్షలు నిర్వహించబడ్డాయి . ఈ పరీక్షా కేంద్రంలో పరీక్ష పత్రాలను సెమ్స్ ఒలింపియాడ్ రాష్ట్ర కన్వీనర్ రామచంద్రారెడ్డి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారపు యాదగిరి గౌడ్ , ట్రస్మా అధ్యక్షులు అధర్ సమ్మారావు ,రామగుండం సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, జిల్లా సెక్రెటరీ తిరుపతిరెడ్డి హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ అరకాల రామచంద్రారెడ్డి మాట్లాడుతు.....ఈ పోటీ పరీక్షలు విద్యార్థుల మేధస్సును పెంపొందించే విధంగా ప్రతిభను వెలికి తీసే విధంగా అన్ని పోటీ పరీక్షలకు ట్రైనింగ్ అయ్యే విధంగా ఉంటాయని తెలిపారు.

# ఫోటోగ్రఫీలో తెలంగాణ,త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉంది

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ...











**కబురు న్యూస్,హైదరాబాద్,మార్చ్ 17 :**
ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉందని,ఆ రోజుల్లో దేశంలో ప్రప్రథమంగా ప్రైవేట్ గా ఫోటో కెమెరాలు కొనుగోలు చేసిన ఘనత హైదరాబాద్,త్రిపుర సంస్థానాలకే దక్కిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.సోమవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంఘమైన తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వెయ్యి మాటల కన్నా ఒక్క ఫోటో ఎంతో గొప్పదన్నారు.పత్రికల్లో ఎన్నో వార్తలు ప్రచురితమైనా పాఠకుల దృష్టిని ఆకర్షించేది ఫోటోలు మాత్రమేనని జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు.చరిత్రలో రికార్డుగా ఉండి పోయేది ఫోటోలే అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావంతో పత్రికలకు ఆదరణ తగ్గి పోతుందని చర్చ జరుగుతుందని,కానీ ఇది తాత్కాలికం మాత్రమేనని,భవిష్యత్తు పత్రికలకే ఉంటుందని ఆయన తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్,రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,టీయూడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ,ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ,ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి గంగాధర్,కె.ఎన్.హరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో ఎస్సీలకు ఎంత శాతం

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం
-ఈకార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ,
- జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్
- సిపిఒ శేఖర్
-జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ



**కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 17.**
జిల్లాలోని శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో ఎస్సీలకు ఎంత శాతం లబ్ది చేకకూరుతుందనే జాబితాలను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు. సోమవారం కలెక్టరేట్ విసి హాల్ లో షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాకు మంగళవారం రానున్న సందర్భంగా జిల్లా అధికారులతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో ఎస్సీలకు ఎంత శాతం లబ్ది చేకూరుతుందని శాఖల వారీగా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీలకు ఎంత శాతం లబ్దిచేకూరుతుందనే జాబితాలను కలెక్టరు పరిశీలించారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా అందించే రైతు భరోసా,రైతు బీమా,రుణ మాఫీ, గృహాలక్ష్మి, స్వయం సహాయక బృందాల రుణాలు, మహిళా శక్తి, 2 బిహెచ్ కె వంటి పథకాల అమలు లో ఎంత మంది ఎస్సీలకు లబ్ది చేకూరిందని జిల్లా కలెక్టరు సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సలహాలను, సూచనలను అధికారులకు కలెక్టరు తెలిపారు. జిల్లా జనాభాలో ఎస్సీలు ఎంత శాతం ఉన్నారు అని సిపిఓ ను అడిగారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, సిపిఒ శేఖర్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, విద్యాశాఖాధికారి విజయ కుమారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, హౌజింగ్ఈఈ రమణమూర్తి, ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిస్, పరిశ్రమలు అధికారి ప్రశాంత్, సివిల్ సప్లై, అధికారి సుగుణబాయి, మెడికల్ అండ్ హెల్త్ అధికారి ఉమాగౌరి, విద్యుత్తు శాఖాధికారి, జిల్లా ఉపాధి అధికారి రాధిక తదితర శాఖల అధికారులు అందరు పాల్గొనారు.

# 18 వేల రూపాయలు వేతనం అందజేయాలి...

- ఉద్యోగ భద్రత కల్పించాలి...
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల లో ఆశా కార్యకర్తల డిమాండ్స్ పరిష్కరించాలి...
- మండల అధ్యక్షురాలు రాజమణి..





**కబురు న్యూస్, శంకరపట్నం మార్చి 17**
గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు 18 వేల రూపాయల వేతనం అందించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు రామగిరి రాజమణి ప్రభుత్వాన్ని కోరారు. సిఐటియు పిలుపుమేరకు బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్లకు ఓ వినతి పత్రాన్ని రాష్ట్రవ్యాప్తంగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజమణి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించి శ్రమకు తగ్గ వేతనంగా కనీస వేతనంగా నెలకు 18 వేల రూపాయల వేతనాన్ని చెల్లించాలని, ఈ ఎస్ ఐ పి ఎఫ్ ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆశా కార్యకర్తలకు ప్రభుత్వము అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం ప్రత్యేక చొరవ తీసుకొని ఆశా కార్యకర్తలను న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం తాసిల్దార్ బత్తుల భాస్కర్ కు ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వపరంగా తమకు న్యాయం చేయాలని కో వినతి పత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్యకర్తలను డిమాండ్ల పరిష్కారం కోసం ప్రత్యేక చర్య తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లలిత జహెదా, సుజాత, పుష్పలత, సులోచన సుభద్ర మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పథకాలు సాధించిన చిన్నారులను అభినందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**కబురు న్యూస్, సుల్తానాబాద్ మార్చి 17:**
మల్కాజిగిరి, మేడ్చల్ లో ఈనెల 16 న జి. సాయి కుమార్ చీఫ్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో జరిగిన మూడోవ జాతీయ స్థాయి కరాటే, కుంఫు పోటీలలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మేఘన, పుష్ప, మీనాక్షి చరిష్మా , అభినయ్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ నుండి జి. హర్ష వర్ధన్ లతోపాటు పలువురు బాల బాలికలు క్రీడా పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పలు విభాగాల్లో బంగారు పథకాలు సాధించారు.

ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం రోజున ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో బంగారు పథకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...విద్యార్థులు రానున్న రోజుల్లో మరింత నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలని ,క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారులకు అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్,మంకీ ఫిస్ట్ కుంఫు అకాడమీ మాస్టర్ జి.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజుల ముందే ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఓసి 5

**– అభినందనలు తెలిపిన జీఎం లలిత్ కుమార్**

**కబురు న్యూస్,గోదావరిఖని మార్చి 17:**
2024-25 సంవత్సరానికి గాను 36 లక్షల టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 15 రోజుల ముందే సాధించినందుకు అర్జీ 1 ఏరియా జిఎం లలిత్ కుమార్ జిడికే ఓసి 5 ఉపరితల గని అధికారులను, యునియన్ నాయకులను, సూపర్ వైజర్లు, ఉద్యోగులను ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిఎం మాట్లాడుతూ గత నెల సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కార్మిక చైతన్య యాత్ర ద్వారా ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యోగులను ఉత్పత్తి ఉత్పధాకతపై అవగాహన కల్పించటం ద్వారా అందరు కలిసి కట్టుగా అంకిత భావంతో పనిచేసి జిడికే ఓసి.5 ఉపరితల గని కి నిర్దేశించిన 36 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 36.19 లక్షల టన్నులు ఉత్పత్తి సాదించి 106 శాతంను 15 రోజుల ముందే సాదించటం జరిగిందని జిఎం తెలిపారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులను, యునియన్ నాయకులను, సూపర్ వైజర్లు, ఉద్యోగులను ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్పూర్తితో మునుముందు



కుడా సమిష్టి కృషితో అంకిత భావంతో కలిసి కట్టుగా పని చేసి మనకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఓసి 5 ఉద్యోగులకు స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె చంద్రశేఖర్, సేఫ్టి అధికారి పొనుగోటి శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ రమేష్, సూపర్డెంట్ ఆఫ్ మైన్స్ అనిల్ గబలే, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటి మేనేజర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఏఐటియుసి పిట్ సెక్రెటరీ ప్రభుదాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఫేర్వెల్ ఫీస్ట్..

**– విద్యార్థుల ఆటపాటలతో దద్దరిల్లిన గార్డెన్..**

**కబురు న్యూస్, గోదావరిఖని మార్చి 17:**
రామగుండం నగరపాలక సంస్థ పరిధి మార్కండేయకాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో 'కృష్ణవేణి' పాఠశాల ఫేర్వెల్ ఫీస్ట్ కార్యక్రమాన్ని సోమవారం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా అష్టంతో విద్యనభ్యసించాలన్నారు. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే చదువుతోనే సాధ్యమన్నారు. ఉన్నతంగా ఉండాలంటే చదువు తప్ప వేరే మార్గంలేదన్నారు. చదువుతోనే పేరుప్రతిష్టలు, ఉన్నతంగా జీవించే అవకాశం ఉందన్నారు. చదువుతోనే ఉన్నతంగా ఉండవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన ఆటపాట కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కొమురయ్యకు గాయాలు...

**– వెనక నుండి ఢీ కొట్టిన మరో ద్విచక్ర వాహనం..**
**– ఆసుపత్రికి తరలింపు...**

**కబురు న్యూస్, శంకరపట్నం మార్చి 17**
రోడ్డు ప్రమాదంలో సీనియర్ బిజెపి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్యకు తీవ్ర గాయాలైనట్లు ప్రత్యక్ష సాక్షులు 108 సిబ్బంది సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య వ్యక్తిగత



అవసరాల కోసం హుజురబాద్ కు వెళ్తుండగా, మార్గమధ్యంలోని మొలంగూర్ క్రాస్ రోడ్డు సమీపంలో కరీంనగర్ నుండి హుజురాబాద్ వైపుకు వెళుతున్న మరో ద్విచక్ర వాహనం రాయల్ ఎన్ఫీల్డ్ అతివేగంగా నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టడంతో జాతీయ రహదారిపై పడడంతో కొమురయ్య తలకు, కాలుకు తీవ్ర గాయాలు కాగా 108 వాహనానికి సమాచారం అందించడంతో ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ ఖాజా ఖలీల్ ఉల్లా ఘటన స్థలానికి చేరుకొని కొమురయ్యకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హుజరబాద్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# కేసీఆర్ గోదారినదికి జీవం పోస్తే... రెవంత్ సర్కార్ గోదారిని ఎడారిగా మార్చారు

**– గోదారి కన్నీటీ గోసకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వం**
**– గోదావరి గోసను కేసీఆర్ కి విన్నవించేందుకు గోదావరిఖని టూ ఎర్రవెల్లి మహ పాదయాత్ర**
**– రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**కబురు న్యూస్, గోదావరిఖని మార్చి 17:**
వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి ఎంతో గోప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ గోదావరి నదికి జీవం పోస్తే, అబద్ధాపు హామిలతో అధికారంలోకి వచ్చిన రెవంత్ సర్కార్ గోదావరి నదిని ఎండబెట్టి రైతులను ప్రజలను అరిగొస పెడుతున్నారని, గోదావరి నదిని ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి దక్కుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరి



గోసను, ప్రజల రైతులు బాధలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి విన్నవించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కో ఆర్డినేటర్ బోడ్డు రవీందర్ ఆధ్వర్యంలో గోదావరి గొస మహ పాదయాత్రను మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ ప్రారంభించగా, మాజీ జడ్పి పుట్ట మధుకర్, మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు, రఘువిర్ సింగ్ ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందన్నారు. రామగుండంలో అగ్గి అంటుకున్నదని, మరో ముద్దం మెరదలైయుందని ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందన్నారు. ఈ మహా పాదయాత్ర అన్నధాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, మాజీ జడ్పీటీసి అముల నారాయణ, కౌశిక హరి, మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్, బాదె అంజలి, కల్వచర్ల కృష్ణావేణీ, ముదాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాగరిక ఫర్నిచర్ మాల్ లో మొదటి వార్షికోత్సవం

**కబురు న్యూస్, గోదావరిఖని మార్చి 17:**
పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం మార్కండేయకాలనీలోని సాగరిక ఫర్నిచర్ మాల్ మొదటి వార్షికోత్సవం సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, పరికిపండ్ల నరహరి, సందర్శించారు. బొంతల రాజేష్ కేక్ కట్ చేసి సాగరిక ఫర్నిచర్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ కి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ మాట్లాడుతూ సారిక ఫర్నిచర్ మాల్ సంవత్సరకాలం పూర్తి చేసిన సందర్భంగా ముందుగా సంస్థకు కృషిచేసిన మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్, స్టాఫ్ కి కాంగ్రెస్ పార్టీ తరపున నా పక్షాన శు భాకాంక్షలు అని తెలిపారు. ఎక్కడలేని విధంగా హైదరాబాద్ ఐకియా ఫర్నిచర్ లాంటి షోరూంకు దీటుగా గోదావరిఖనిలో పెట్టినందుకు అభినందిస్తున్నానని, మీకు నచ్చిన విధంగా ఫర్నిచర్ కష్టమేషన్ చేసి హొల్సేల్ రేట్స్ కే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖని కస్టమర్స్ కస్టమర్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ మా సంస్థ సాగరిక ఫర్నిచర్ మాల్ కస్టమర్స్ సహకారంతో సక్సెస్ ఫుల్ గా మొదటి సంవత్సరం పూర్తి చేసుకుంది. ఇలాగే ప్రతి సంవత్సరం కస్టమర్స్ సహకారం ఉండాలని, వారికి ఇంకా సరసమైన ధరలో అతి తక్కువ ధరలో చాలా మోడల్స్ అండ్ వెరైటీస్ తేవడానికి కృషి చేస్తామని, హైదరాబాద్ ఐక్య షోరూం మోడల్స్ కి దీటుగా మీకు నచ్చిన విధంగా ఫర్నిచర్ కష్టమైజేషన్ చేసి హొల్సేల్ రేట్స్ కె ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిఖిల్, ఫణి, వెంకటేష్, ఖలీల్, షాప్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి గోస కాదు.... దమ్ముంటే ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితుల యాత్ర చెయ్ కోరుకంటి

**– కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్:**

**కబురు న్యూస్, పెద్దపల్లి జిల్లా మార్చి 17:**
గోదావరి గోస కాదు, దమ్ముంటే ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితుల కోసం కోరుకంటి చెందర్ యాత్ర చేయాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ విమర్శించారు. ఈ సందర్భంగా గోదావరిఖని నుండి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కి పాదయాత్ర చేపట్టిన కోరుకంటి చందర్ నీ ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ.... మిస్టర్ కోరుకంటి 420 గోదావరి గోస యాత్ర కాకుండా ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితుల యాత్ర చేస్తే బాగుంటుందని ,అదేవిధంగా నువ్వు పాదయాత్ర కాదు మోకాళ్ల యాత్ర చేసిన పొర్లు దండాలు పెట్టుకుంటూ వెళ్లిన ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితి లేదనీ,10 సంవత్సరాలు ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు చుక్క నీరు ఇవ్వకుండా మీ స్వలాభం కోసం పనిచేసే నాయకులు మీరైతే, ప్రభుత్వం ఏర్పడ్డ 10 నెలల కాలంలోనే ఈ ప్రాంతంలో ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని పనిచేసిన నాయకులు రాజ్ ఠాకూర్ అని, తమ మంత్రి శ్రీధర్ బాబు ఒక లక్ష్యంతో



తన నియోజకవర్గం తో పాటు , పెద్దపల్లి జిల్లా, అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కొరకు చేస్తున్న అలుపెరగని పని విధానం అందరూ చూస్తున్నారని, ఇసుక దొంగ పుట్ట మధు, తమరు మాట్లాడితే కొంగ దొంగ జపం గుర్తుకు వస్తుందని, మిమ్మల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వారు హెచ్చరించారు.

**దమ్ముంటే అంతర్గాం కి రా రైతులకు నీళ్లు ఎట్లా ఇస్తున్నాము చూపిస్తాుమాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం:**

గోదావరి గోస పేరుతో పాదయాత్ర చేస్తున్న కోరు కంటి ప్రచారం కొరకు కాకుండా మి రాజకీయ ఉనికి కోసం కాకుండా నిజం ఏంటో తెలుసుకోవాలంటే దమ్ముంటే అంతర్గా0 కి రావాలనీ,ప్రతి ఎకరాకు రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ,శ్రీధర్ బాబు సహకారంతో ,రేవంత్ రెడ్డి ఆశీస్సులతో, ఏ విధంగా నీరు అందిస్తున్నామో చూపిస్తామని, మిది పాదయాత్ర కాదు, కేసీఆర్ మెప్పుకొరకు చేస్తున్న ఉనికియాత్ర అని ఎద్దేవా చేశారు.

**కోరు కంటి మీది పాదయాత్ర కాదు ,అధికార దాహాయాత్రుడిసిసి ప్రధాన కార్యదర్శిపూదరి సత్తయ్య గౌడ్:**

గోదావరి గోస పేరుతో చేస్తున్న కోరు కంటి మీది పాదయాత్ర కాదు, అధికార దాహయాత్ర అని ,10 సంవత్సరాలు ప్రజలను కష్టపెట్టి అధికారం ఉందని అహంకారంతో.., ఈరోజు అధికారం కావాలని ఉనికి కోసం పార్టీలోని మెప్పుకోసం కేసీఆర్ దగ్గర మి పేరు కోసం చేస్తున్న అధికార దాదయాత్ర అని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఓబిసిఎల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ,మాజీ ఎంపీపీ ,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ ,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముచ్చ కుర్తి రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం...

**కబురు న్యూస్,బోధన్ మార్చి 17..**
బోధన్ పట్టణంలోని నాగన్ పల్లి వాగులో గుర్తుతెలియని మృత దేహం లభ్యమైనట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి పేర్కొన్నారు. నాగన్ పల్లి శివారులోని పసుపు వాగులో గుర్తు తెలియని సుమారు 40ఏళ్ల వ్యక్తి మృతదేహం తెలియాడినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని సంబంధీకులు ఎవరైనా ఉంటే రూరల్ ఠాణా లో సంప్రదించాలని సూచించారు.




## ప్రజావాణికి 64 ఫిర్యాదులు

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,మార్చి 17 :**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, ట్రైనీ కలెక్టర్ సంకేత్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఎలాంటి జంకు బెడియా లేకుండా పరీక్షలు రాయాలి..

**– మొలంగూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఘన వీడ్కోలు..**
**– ప్రధానోపాధ్యాయురాలు నీరజ..**

**కబురు న్యూస్, శంకరపట్నం మార్చి 17**
ప్రతి విద్యార్థి విద్యార్థిని ఎలాంటి జంకు బేడియా భయం లేకుండా ఇన్నాళ్లు చదివిన చదువును మెదడుకు ఆస్వాదించుకొని ఇష్టంతో పరీక్షలు రాసి ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ సూచించారు.సోమవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని, మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ మాట్లాడారు. విద్యార్థులు ఎలాంటి జంకు భయం లేకుండా ఇన్నాళ్లు చదివిన చదువును మెదడుకు ఆలంబించుకొని పదవ తరగతి పరీక్షలు రాసి ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆటపాటలతో ఆహుతులను అలరించారు. నేటి సమాజంలో ఆకట్టుకున్న మొబైల్ వాడకం ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుందని స్క్రిప్ట్ తయారు చేసిన ఉపాధ్యాయురాలు లక్ష్మిని, విద్యార్థులను, విద్యార్థుల ప్రతిభ కు ప్రదర్శనకు పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు ఆహుతులుఅభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వార్2 సినిమా రిలీజ్ డేట్ కన్ఫమ్

## ఆగస్టు 14న రిలీజ్ చేస్తామని సినీవర్గాల వెల్లడి

కబురు సినిమా మార్చి17:



ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత దేవర అనే సినిమా చేశాడు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఇక వార్2 చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చాడు. ఇందులో బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు.ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వస్తున్నారు. అయితే వారి ఎదురుచూపులకి మేకర్స్ ఫులిస్టాప్ పెట్టారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ గురించి ఓ నెటిజన్ పోస్ట్ పెడుతూ 'వార్ 2' మూవీ గురించి ప్రస్తావించాడు. దీనిపై సదరు నిర్మాణ సంస్థ స్పందిస్తూ గుడ్ న్యూస్ చెప్పింది మేము వార్ 2 మార్కెటింగ్ ప్రారంభించక ముందే అద్భుతంగా సెటప్ చేశారు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది ఆగస్ట్ 14న థియేటర్లలో అల్లకల్లోలం సృష్టిస్తుంది అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. దీంతో అభిమానుల ఆనందం హద్దులు దాటింది. ఇద్దరు పవర్ ఫుల్ హీరోస్ తెరపై జంటగా కనిపిస్తే ఆ సందడి పీక్స్‌లో ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ పర్‌ఫార్మెన్స్ చూడడానికి రెండు కళ్లు సరిపోవు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇండిపెండెన్స్ డే స్పెషల్‌గా ఆగస్టు 14న రిలీజ్ చేస్తారని ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. అయితే, ఇటీవల హృతిక్ రోషన్‌కు గాయం కావడంతో షూటింగ్‌కు బ్రేక్ పడిందని.. అనుకున్న టైంకు మూవీ రిలీజ్ కాదేమో అనే అనుమానాలు నెలకొనగా, ఎట్టకేలకి క్లారిటీ వచ్చేసింది. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన స్పై థ్రిల్లర్ మూవీ 'వార్ కాగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా వార్ 2 వస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా కనిపించనున్నట్లు సమాచారం. అయితే, ఏజెంట్ పాత్రలన్నింటి కంటే డిఫరెంట్‌గా ఈ మూవీలో ఎన్టీఆర్ పాత్ర ఉండనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఈ మూవీతోనే ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఈ మూవీ తర్వాత ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

# నిరాశలో నిధి అగర్వాల్

## నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా

కబురు సినిమా మార్చి17:



అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి - ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుదల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. 'ది రాజా సాబ్'లో మరికొందరు కథానాయికలు ఉన్నా... 'హరిహర వీరమల్లు'లో మాత్రం నిధి అగర్వాల్ సోలో హీరోయిన్. పైగా తాజాగా విడుదలైన రిలీజ్ డేట్ పోస్టర్ లో గుర్రమెక్కి ఉన్న నిధి ఫోటోను చూస్తే... ఆమె ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలలోనూ నటించినట్టు అర్థమౌతోంది. మరి ఈ రెండు సినిమాలతో ఆమె ఆశించిన గుర్తింపు దక్కుతుందేమో చూద్దాం.

# అవకాశాలు పెరిగిన కయాదు లోహర్


కబురు సినిమా మార్చి17:

చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ ఆడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.



# పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్

కబురు సినిమా మార్చి17:



సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. ఇటీవలే పెళ్లి చేసుకుంది. పెళ్ళికారణంగా సినిమాలకు చిన్న బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారనుంది. అంతే కాదు పెళ్లి తర్వాత వరుస ఫోటో షూట్స్ తో మతిపోగొడుతోంది. తాజాగా కొన్ని గ్లామరస్ ఫోటోలు వదిలింది ఈ చిన్నది.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో

## పవర్‌ఫుల్ రోల్‌లో విజయశాంతి

కబురు సినిమా మార్చి17:



నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి . కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాలో సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా.. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రలో నటిస్తోంది. కర్తవ్యం సినిమాలో విజయశాంతి పేరు వైజయంతి కాగా ఇప్పుడు ఈ సినిమాలో కూడా అదే పేరు పెట్టారు. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ గానే కనిపిస్తోంది. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టని వైజయంతి కొడుకు విషయంలో ఏం చేసింది అనే కోణంలో సాగే కథలా సినిమా ఉంటుందని టీజర్‌ని చూస్తే అర్థమవుతుంది. 10 సంవత్సరాల నా కెరీర్ లో ఇలాంటి ఎన్నో ఆపరేషన్స్.. కానీ చావుకు ఎదురెళు_న్న ప్రతీసారి నా కళ్ల ముందు కనిపించే ముఖం.. నా కొడుకు అర్జున్ అంటూ విజయశాంతి వాయిస్ ఓవర్ తో ఈ టీజర్ మొదలైంది. విజయశాంతి వైజయంతి అనే పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించగా.. ఆమె కొడుకు పాత్రలో కళ్యాణ్ రామ్ కనిపించాడు. నెక్స్ బర్త్ డే నాటికి పోలీస్ గా ఖాకీ డ్రెస్ లో చూడాలని వైజయంతి తన కొడుకుని కోరుతుంది. కాని లాఠీ చేతపట్టాల్సిన అర్జున్.. కొన్ని అనుకోని పరిస్థితుల్లో కత్తి పట్టుకొని రౌడీల మీద యుద్ధానికి బయలుదేరినట్లు టీజర్ లో చూపించారు. టీజర్‌లో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఎలివేట్ అయ్యేలా కట్ చేశారు. అయితే హీరోయిన్ ను పూర్తిగా సైడ్ చేశారు. విజయశాంతి చెప్పిన డైలాగ్స్ చూస్తే ఆమెకి కొడుకు అంటే ఎంత ఇష్టమో అర్థమవుతుంది. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ, వైరం, ఎమోషన్స్, సెంటిమెంట్ నేపథ్యంలో చిత్రాన్ని తెరకెక్కించినట్టు అర్థమవుతుంది. ఏది ఏమైన టీజర్ సినిమాపై బోలెడన్ని అంచనాలు పెంచేసింది. మీరు టీజర్‌పై ఓ లుక్కేయండి.

# సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది : రష్మిక

కబురు సినిమా మార్చి17:



బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది.ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com